

నేడు రాయచూరు జిల్లాకు సీఎం రాక

రాయచూరు, మార్చి 13 : పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల కోసం ముఖ్యమంత్రి సిద్దరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ గురువారం జిల్లాకు వస్తున్నారని రాష్ట్ర చిన్ననీటిపారుదల శాఖ మంత్రి ఎన్ఎస్ బోసరాజు తెలిపారు. బుధవారం నగరంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పలు అభివృద్ధి పనులను ప్రారంభిస్తారన్నారు. గ్యారంటీ పథకాలకు సంబంధించి ప్రత్యేక సమావేశంలో పనుల పురోగతి అమలుపై సీఎం, డీసీఎం సమీక్ష నిర్వహిస్తారని అన్నారు. రూ.275 కోట్లతో చీకలపర్వి సమీపంలో తుంగభద్రపై బ్రిడ్జ్ కం బ్యారేజ్ నిర్మాణ పనులకు శ్రీకారం చుడతారని తెలిపారు.



సిట్టింగుల్లో భారీ మార్పులు

- బీజేపీ రెండో జాబితాలో 20 మంది ఖరారు
- పార్టీలో చేరకనే ఇద్దరికి టిక్కెట్లు
- మైసూరు నుంచి యదువీర్, బెంగళూరు గ్రామీణ నుంచి డాక్టర్ మంజునాథ్


బెంగళూరు, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల వేడి సమీపిస్తున్న వేళ రాష్ట్రం నుంచి 20 మంది బీజేపీ అభ్యర్థుల జాబితాను పార్టీ అధిష్టానం బుధవారం ప్రకటించింది. సిట్టింగులలో భారీ మార్పులు చేసింది. మైసూరు ఎంపీ ప్రతాప్‌సింహ, బెంగళూరు ఉత్తర డీవీ సదానందగౌడతోపాటు పలువురు కీలక నేతలను మార్చింది. మాజీ ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మైను లోక్‌సభ బరిలోకి నిలిపింది. కేంద్ర మంత్రులలో ముగ్గురికి టిక్కెట్లు దక్కాయి. మరోసారి ధారవాడ నుంచే ప్రహ్లాద్‌జోషి, బీదర్ నుంచి భగవంత్ ఖూబాకు చోటు దక్కింది. ఉడుపి - చిక్కమగళూరు స్థానం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న శోభాకరంద్లాజెను బెంగళూరు ఉత్తరకు మార్చింది. సుదీర్ఘకాలం ఎంపీగా, కేంద్రమంత్రిగా వ్యవహరించిన దావణగెరె ఎంపీ జీఎం సిద్దేశ్వర్ స్థానంలో ఆయన భార్య అభ్యర్థి అయ్యారు. ఉడుపి - చిక్కమగళూరు నుంచి విధానపరిషత్ ప్రతిపక్షనేత కోట శ్రీనివాసపూజారి అభ్యర్థి అయ్యారు.



బీజేపీ విడుదల చేసిన జాబితా

నియోజకవర్గం	అభ్యర్థి
1. చిక్కోడి	అన్నాసాహెబ్ శంకర్‌జొల్లె
2. బాగల్కోటె	పీసీ గద్దిగౌడర్
3. బిజాపూర్	రమేశ్ జిగజిణగి
4. కలబురగి	డాక్టర్ ఉమేశ్‌జాధవ్
5. బీదర్	భగవంత్‌ఖూబా
6. కొప్పళ	డాక్టర్ బసవరాజ్ కావ్యేటర్
7. బళ్లారి	బి.శ్రీరాములు
8. హావేరి	బసవరాజ్ బొమ్మై
9. ధారవాడ	ప్రహ్లాద్‌జోషి
10. దావణగెరె	గాయత్రి సిద్దేశ్వర్
11. శివమొగ్గ	బీవై రాఘవేంద్ర
12. ఉడుపి-చిక్కమగళూరు	కోట శ్రీనివాసపూజారి
13. దక్షిణకన్నడ	కెప్టెన్ బ్రిజేశ్‌చౌట
14. తుమకూరు	వి. సోమణ్ణ
15. మైసూరు	యదువీర్ కృష్ణదత్త ఒడెయార్
16. చామరాజనగర	ఎస్. బాలరాజ్
17. బెంగళూరుగ్రామీణ	డాక్టర్ సీఎన్ మంజునాథ్
18. బెంగళూరు ఉత్తర	శోభాకరంద్లాజె
19. బెంగళూరు సెంట్రల్	పీసీ మోహన్
20. బెంగళూరు దక్షిణ	తేజస్వి సూర్య


అన్నాసాహెబ్ శంకర్‌జొల్లె



పీసీ గద్దిగౌడర్


రమేశ్ జిగజిణగి


డాక్టర్ ఉమేశ్‌జాధవ్


భగవంత్‌ఖూబా


బి.శ్రీరాములు


బసవరాజ్ బొమ్మై


ప్రహ్లాద్‌జోషి


బీవై రాఘవేంద్ర


కోట శ్రీనివాసపూజారి


డాక్టర్ సీఎన్ మంజునాథ్


యదువీర్ కృష్ణదత్త ఒడయార్

సిట్టింగుల్లో ఆగ్రహం

బీజేపీ టిక్కెట్ల కోసం సిట్టింగులలో ఆగ్రహం పెల్లుబికుతోంది. బెంగళూరు ఉత్తర నుంచి మరోసారి పోటీ చేయాలనుకున్న సదానందగౌడకు మొండి చేయి మిగిలింది. మైసూరు ఎంపీ ప్రతాప్‌సింహ మరోసారి తానే అభ్యర్థినంటూ ధీమా వ్యక్తం చేశారు. యదువీర్ పేరును ప్రకటించడంతో ఏసీలో గడిపే యదువీర్ అభ్యర్థి అయితే స్వాగతిస్తానని పరోక్షంగా తన ఆక్రోశాన్ని వ్యక్తం చేశారు. బుధవారం మైసూరులో ఒక్కలిగ సంఘాలతోపాటు వివిధ వర్గాలు నిరసన ర్యాలీలు చేపట్టాయి. ప్రతాప్‌సింహకే టిక్కెట్ ఇవ్వాలని డిమాండ్ చేశాయి. విజయపుర ఎంపీ రమేశ్ జిగజిణగి వరుసగా గెలుపొందుతూ వస్తున్నారు. ఇటీవల ఆయన అనారోగ్యానికి గురయ్యారు. దీంతో టిక్కెట్ తప్పినట్టేననే ప్రచారం జరిగింది. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తనకు కాకుండా విజయపురలో మరొకరికి టికెట్ రాదని సవాల్ చేశారు. కొన్ని గంటల వ్యవధిలోనే మరోసారి రమేశ్‌జిగజిణగి అభ్యర్థిగా ప్రకటించారు.


కెప్టెన్ బ్రిజేశ్‌చౌట


వి. సోమణ్ణ


కటీల్

కటీల్‌కు కటీఫ్

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా సుదీర్ఘకాలం వ్యవహరించిన నళిన్‌కుమార్ కటీల్‌కు టికెట్ దక్కలేదు. శాసనసభ ఎన్నికల్లో పార్టీ ఓటమికి ఆయన నిర్లక్ష్యమే కారణమని అధిష్టానం పలు సందర్భాల్లో మందలించింది. ఆ వెంటనే ఆయన రాజీనామాకు సిద్ధమైనా కొంతజాప్యం జరిగింది. పార్టీ సీనియర్ నేత ఈశ్వరప్ప కుమారుడు కాంతేశ్ కోసం చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. హావేరి నుంచి బరిలోకి దింపాలని ఆయన కసరత్తు చేశారు. కానీ ఇదే స్థానం నుంచి తాజా మాజీ సీఎం బసవరాజ్ బొమ్మైకు అవకాశం కల్పించారు. బెంగళూరు సెంట్రల్ నుంచి పీసీ మోహన్‌కు టిక్కెట్ దక్కదనే ప్రచారం జరిగిన మరోసారి ఢోకాలేదనేది ఖరారైంది. బెంగళూరు సెంట్రల్ నుంచి పీసీ మోహన్, దక్షిణ నుంచి తేజస్వి సూర్య అభ్యర్థులయ్యారు.


శోభాకరంద్లాజె


పీసీ మోహన్


తేజస్వి సూర్య

బీజేపీలో చేరకముందే యదువీర్, మంజునాథ్‌కు టిక్కెట్లు



దశాబ్దాలకాలంగా చిరపరిచితులై రాజకీయాలతో సంబంధం లేకుండా వ్యవహరిస్తున్న ఇద్దరు ప్రముఖులకు బీజేపీ టిక్కెట్లు కేటాయించింది. వారు ఇప్పటి వరకు పార్టీతో సంబంధాలు గానీ, సభ్యత్వంగానీ లేనివారు. మైసూరు సంస్థానం యువరాజు యదువీర్‌కు మైసూరు టిక్కెట్ కేటాయించారు. ఆయన ఇప్పటి వరకు పార్టీలో చేరడంగానీ, రాజకీయాల్లోకి వచ్చే అంశం కూడా స్పష్టం చేయలేదు. ఇక జయదేవ ఆసుపత్రుల డైరెక్టర్‌గా చిరపరిచితులైన డాక్టర్ సీఎన్ మంజునాథ్ కూడా రాజకీయాలతో సంబంధం లేనివారు. ఆయన పోటీ చేసే విషయమై బుధవారం దాకా స్పష్టత లేదు. ప్రతిపక్షనేత అశోక్, జేడీఎస్ నేత కుమారస్వామి వేర్వేరుగా బుధవారం ప్రకటనలు చేశారు. గురువారం డాక్టర్ మంజునాథ్ బీజేపీలో చేరుతారని స్పష్టం చేశారు. ఈలోగానే ఆయనను టిక్కెట్ వరించింది.


మాజీ ముఖ్యమంత్రి యడియూరప్పతో భేటీ అయిన పద్మశ్రీ గ్రహీత డాక్టర్ సీఎన్ మంజునాథ్

నేడు బీజేపీలోకి మంజునాథ్

- 'జయదేవ' అపారసేవలతో గుర్తింపు
- దేవెగౌడ అల్లుడి రాజకీయ అరంగేట్రం


బెంగళూరు, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): జయదేవ ప్రభుత్వ హృద్రోగ ఆసుపత్రుల డైరెక్టర్‌గా 16ఏళ్లు సేవలందించి రాష్ట్ర వాసులకే కాకుండా దాదాపు దక్షిణాది వాసులకు చిరపరిచితులైన, పద్మశ్రీ గ్రహీత డాక్టర్ సీఎన్ మంజునాథ్ రాజకీయ ప్రవేశానికి ముహూర్తం ఖరారైంది. ఆయన రాజకీయ ప్రవేశంపై నెలరోజులకు పైగా సాగుతున్న ఉత్కంఠకు తెరపడింది. గురువారం ఆయన బీజేపీలో చేరనున్నారు. ఈలోగానే బుధవారం ఆయనను బెంగళూరు గ్రామీణ అభ్యర్థిగా బీజేపీ అధిష్టానం ప్రకటించింది. జయదేవ ఆసుపత్రుల డైరెక్టర్‌గా వ్యవహరించిన మంజునాథ్ వైద్యం ముందు ఫీజు తర్వాత అనే నినాదంతో సుమారు 16 ఏళ్లకు పైగా సేవలందించారు. గుండె ఆపరేషన్ల ద్వారా ఎందరో జీవితాల్లో చెరగని ముద్రలా నిలిచారు. మాజీ ప్రధాని దేవెగౌడ సొంత అల్లుడు డాక్టర్ మంజునాథ్. దేవెగౌడ కుటుంబమంతా రాజకీయాల్లోనే కొనసాగుతున్నా సొంత కుమార్తె, అల్లుడు అటువైపు తొంగి చూడలేదు. ఇటీవలే డైరెక్టర్ హోదా నుంచి పదవీ విరమణ పొందారు. అప్పటి నుంచి ఆయన రాజకీయ ప్రవేశంపై చర్చలు ఆరంభమయ్యాయి. ఇదే సందర్భంలోనే జేడీఎస్, బీజేపీ పొత్తు కుదిరింది. ఉమ్మడి అభ్యర్థిగా మంజునాథ్ చేత పోటీ చేయించాలనే ప్రయత్నాలు సాగాయి. రాజకీయాలకు వచ్చేది లేదని వృత్తిరీత్యా దక్కిన గౌరవం చాలని, భవిష్యత్తులో కూడా డాక్టర్‌గానే కొనసాగుతానని మంజునాథ్ పలు సందర్భాలలో స్పష్టం చేశారు. చివరకు ఆయన రాజకీయాల్లోకి వచ్చే విషయం స్పష్టమైంది. పార్టీలో చేరకనే మంజునాథ్‌ను బెంగళూరు గ్రామీణ లోక్‌సభ అభ్యర్థిగా బీజేపీ ప్రకటించింది. కాంగ్రెస్ నుంచి సిట్టింగ్ ఎంపీ డీకే సురేశ్ మళ్లీ పోటీ చేస్తున్నారు. ఇప్పటికే ఆయనకు టిక్కెట్ ఖరారైంది. కాగా డాక్టర్ మంజునాథ్ రాజకీయాల్లోకి రావడాన్ని స్వాగతిస్తున్నామని డీకే సురేశ్ అన్న, ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ ప్రకటించడం గమనార్హం.

కేంద్రమంత్రుల పోటీ లేనట్టే...

రాష్ట్రం నుంచి కేంద్రమంత్రులు ఇద్దరు పోటీ చేస్తారనే ప్రచారానికి తెరపడింది. కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ దక్షిణకన్నడ నుంచి, విదేశీ వ్యవహారాలశాఖ మంత్రి జైశంకర్ బెంగళూరు దక్షిణ అభ్యర్థి అవుతారనే ప్రచారం జరిగింది. కానీ రెండుస్థానాలకు అభ్యర్థులు ప్రకటించడంతో రాష్ట్రం నుంచి వారి పోటీ లేనట్టేనని స్పష్టమయింది.

జేడీఎస్ కోటాకు రెండేనా..?

బీజేపీ, జేడీఎస్ ఉమ్మడిగా ఎన్నిలకు వెళ్తున్న తరుణంలో జేడీఎస్ కోటాకు రెండు సీట్లే కేటాయించే అవకాశం కనిపిస్తోంది. జేడీఎస్‌కు బలమైన ప్రాంతాల్లో హాసన్, మండ్య, తుమకూరు, బెంగళూరు గ్రామీణ ఉన్నాయి. తుమకూరు నుంచి సోమణ్ణకు, బెంగళూరు గ్రామీణ నుంచి డాక్టర్ సీఎన్ మంజునాథ్‌కు బీజేపీ టిక్కెట్లు ప్రకటించింది. ఇక జేడీఎస్‌కు బలమైనవి రెండు నియోజకవర్గాలే మిగిలాయి. ఇక కోలారులో కొంతమేర ప్రాబల్యం ఉన్నా ఇటీవల మారిన సమీకరణలతో పోటీ చేసేంతటి బలాన్ని కోల్పోయింది.





సదానందగౌడకు షాక్

- బీజేపీ సీనియర్ నేతకు టిక్కెట్ గల్లంతు

బెంగళూరు, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): బీజేపీ సీనియర్ నేత, ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రిగా వ్యవహరించిన డీవీ సదానందగౌడకు పార్టీ అధిష్టానం షాక్ ఇచ్చింది. బెంగళూరు ఉత్తర లోక్‌సభ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న సదానందగౌడకు టిక్కెట్ నిరాకరించింది. బుధవారం మధ్యాహ్నం పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా స్వయంగా ఫోన్ చేసి రానున్న ఎన్నికల్లో టిక్కెట్ ఇవ్వలేమని చెప్పారు. ఇదే విషయాన్ని సదానందగౌడ ఫేస్‌బుక్ ద్వారా వివరించారు. బెంగళూరు ఉత్తర నియోజకవర్గంలో పదేళ్లుగా తనకు మద్దతు ఇస్తున్నవారందరికీ ధన్యవాదాలని తెలిపారు. దక్షిణకన్నడ జిల్లా పుత్తూరుకు చెందిన సదానందగౌడ 1994లో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అంతకుముందు బీజేపీలో వివిధ స్థాయిల్లో పనిచేశారు. 2011లో ముఖ్యమంత్రిగా వ్యవహరించారు. ఆ తర్వాత విధానపరిషత్ ప్రతిపక్షనేతగాను కొనసాగారు. 2014లోక్‌సభ ఎన్నికల్లో బెంగళూరుఉత్తర నుంచి గెలుపొందారు. ఏడేళ్లపాటు ప్రధానమంత్రి నరేంద్రమోదీ కేబినెట్‌లో వివిధశాఖల మంత్రిగా వ్యవహరించారు. ఏడాది క్రితం సదానందగౌడ ప్రత్యక్షరాజకీయాలకు గుడ్‌బై చెప్పారు. లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఇటీవల జనవరి నుంచి మరోసారి పోటీ చేసే ఆసక్తి కనబరిచారు. ఇదే విషయాన్ని పార్టీ జాతీయ నేతలకు వివరించారు. చివరకు టిక్కెట్ ఇచ్చేది లేదని పార్టీ అధిష్టానం తేల్చి చెప్పింది. ఇదే స్థానం నుంచి కేంద్రమంత్రిగా వ్యవహరిస్తున్న శోభాకరంద్లాజెను అభ్యర్థిగా పార్టీ ప్రకటించింది. కాగా కేపీసీసీ అధ్యక్షుడు, ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ మాట్లాడుతూ బీజేపీకి చెందిన ముగ్గురు ఎంపీలు తమను కలిశారని పేర్కొన్నారు. సదానందగౌడ కాంగ్రెస్‌లోకి చేరితే సాదరంగా స్వాగతిస్తామన్నారు.

రాష్ట్రానికి బీజేపీ అన్యాయం

- మాట నిలబెట్టుకోని మోదీ
- సీఏఏతో మతాలమధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం
- బీజేపీకి గో బ్యాక్ చెప్పే సమయం వచ్చేసింది
- సీఎం సిద్దరామయ్య


ఉడుపి సమావేశంలో సీఎం సిద్దరామయ్య తదితరులు

బెంగళూరు/చింతామణి, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రానికి కేవలం రాజకీయ దురుద్దేశ్యాలతో అన్యాయం చేస్తున్న బీజేపీకి గోబ్యాక్ చెప్పే సమయం వచ్చేసిందని ముఖ్యమంత్రి సిద్దరామయ్య పేర్కొన్నారు. ఉడుపిలో బుధవారం గ్యారెంటీ పథకాల లబ్ధిదారుల సమావేశంలో పాల్గొన్న సీఎం అనంతరం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సీఎం ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాటను ప్రధాని మోదీ నిలబెట్టుకోలేదన్నారు. పేద ప్రజల కడుపు నింపే అన్నభాగ్య పథకానికి కేంద్రం బియ్యాన్ని నిరాకరించిందన్నారు. జీఎస్టీ వాటాల విడుదల, కరువు సాయం, రాష్ట్ర నీటిపారుదల ప్రాజెక్టుల విషయాల్లోనూ రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిందన్నారు. పేద, మధ్యతరగతి ప్రజల ఖాతాల్లోకి నేరుగా డబ్బులు జమ చేస్తూ వారి జీవితాలను మెరుగుపరుస్తుంటే బీజేపీ కేవలం తప్పుడు హామీలతో కాలం నెట్టుకొచ్చిందన్నారు. సబ్ కా సాథ్ సబ్ కా వికాస్ అంటూనే దేశంలో పౌరసత్వ చట్టం ద్వారా మతాలమధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం జరుగుతోందన్నారు. తమ సొంతపార్టీ ఎంపీ రాజ్యాంగంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసినా ప్రధాని మోదీగానీ, బీజేపీ అగ్రనేతలు స్పందించక పోవడాన్ని బట్టి చూస్తూ వారి మౌనాన్ని అంగీకారంగా భావించాల్సి వస్తుందన్నారు. అనంతరం చింతామణిలో జరిగిన సభలోనూ ముఖ్యమంత్రి ప్రసంగించారు. మాజీ ప్రధాని దేవెగౌడ ద్వంద్వ తీరుపై చింతామణి సమావేశంలో విరుచుకుపడ్డారు. మోదీ ప్రధాని అయితే దేశం విడిచేస్తానని చెప్పిన దేవెగౌడ ఇప్పుడు మోదీతో తనకు జన్మజన్మల అనుబంధం ఉందంటూ కూనిరాగాలు తీస్తున్నారని అన్నారు. ఏడుకోట్లమంది కన్నడిగులకు ద్రోహం చేస్తున్న బీజేపీని ఎట్టి పరిస్థితుల్లోనూ క్షమించవద్దని తెలిపారు. బీజేపీతో జత కలిసిన జేడీఎస్ తమ పేరులోని సెక్యులర్ పదాన్ని తొలగించుకుంటే మంచిదని హితవు పలికారు. గ్యారెంటీల కమిటీ అధ్యక్షుడు హెచ్ఎం రేవణ్ణతోపాటు మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించినట్టుగా ఐదుగ్యారెంటీ పథకాలను విజయవంతంగా అమలు చేయడం ద్వారా జాతీయస్థాయిలోనూ ఆదరణ పొందాయని, ఆర్థికంగా దివాళా తీశారన్న విమర్శకుల నుంచి సైతం ప్రశంసలు అందుకుంటున్నామని సిద్దరామయ్య పేర్కొన్నారు. బడ్జెట్‌లో రూ.1.20 లక్షల కోట్లు అభివృద్ధి పనులకు, రూ.58వేలకోట్లు గ్యారెంటీ పథకాలకు కేటాయించామన్నారు. ఐదేళ్ల వరకు గ్యారెంటీ పథకాలు కొనసాగుతాయన్నారు. ఉచిత ప్రయాణంతో ధర్మస్థళకు భక్తుల సంఖ్య పెరిగి హుండీ ఆదాయం అధికమైందని ధర్మస్థళ ధర్మాధికారి లేఖ రాశారన్నారు. ఇందిరాక్యాంటీన్లను కూడా పెంచుతామన్నారు. ఈ ఏడాది 188 ఇందిరా క్యాంటీన్లను కొత్తగా తెరవడం ద్వారా కార్మికులు, పేదలకు తక్కువ ఖర్చుతో భోజనం అందించనున్నట్టు తెలిపారు. రాజ్యాంగ పీఠిక గురించి అన్ని పాఠశాల, కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్టు తెలిపారు. బీజేపీ ఎంపీ అనంతకుమార్‌హెగ్డే చేసిన వ్యాఖ్యలను తిప్పికొట్టారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు ఆయనకు తగిన బుద్ధి చెప్పాలన్నారు. కోలారులో మిల్క్ యూనియన్ నుంచి రూ.200 కోట్లతో గోల్డెన్‌డెయిరీ ఏర్పాటు, రూ.53 కోట్లతో 10వేల లీటర్ల సామర్థ్యం కల్గిన నందిని ఐస్‌క్రీమ్ విభాగం చింతామణిలో స్థాపించడం, బంగారపేట నియోజకవర్గంలో 50 ఎకరాలలో 12 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని చేయనున్నట్టు తెలిపారు. ఇంతేకాక చింతామణిలో రూ.431 కోట్ల తో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం ద్వారా నియోజకవర్గ సమగ్ర వికాసానికి పాటుపడుతున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సుధాకర్ మాట్లాడుతూ చింతామణి నియోజకవర్గానికి గ్యారెంటీ పథకాలతో ప్రయోజనం వివరాలు తెలిపారు. కరువు పరిహారానికి తొలి విడత 97,134 మంది రైతులకు ఇప్పటివరకు రూ.17.68 కోట్లు విడుదల చేసినట్టు వివరించారు. కార్యక్రమంలో మంత్రులు హెచ్‌సీ మహదేవప్ప, కృష్ణబైరేగౌడ, భైరతి సురేశ్, సీఎం రాజకీయ కార్యదర్శి, ఎమ్మెల్సీ నసీర్ అహ్మద్, రాష్ట్రప్రభుత్వ గ్యారెంటీ పథకాల సమితి అధ్యక్షుడు హెచ్‌ఎం రేవణ్ణ, ఎమ్మెల్యేలు సుబ్బారెడ్డి, ప్రదీప్ ఈశ్వర్, బీఎస్ రవికుమార్, పుట్టస్వామిగౌడ, కేవై నంజేగౌడ, ఎమ్మెల్సీలు వైఏ నారాయణస్వామి, చిదానంద గౌడ, ఎంఎల్ అనిల్ కుమార్ పాల్గొన్నారు.


అధికార ప్రతినిధులుగా ఐదుగురు మంత్రులు

బెంగళూరు, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రప్రభుత్వ సాధనలను ప్రజల్లోకి తీసుకెళ్లే ఉద్దేశ్యంతో ఐదుగురు మంత్రులు ప్రభుత్వ అధికార ప్రతినిధులుగా నియమితులయ్యారు. ముఖ్యమంత్రి సిద్దరామయ్య, ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి హెచ్‌కే పాటిల్ మాత్రమే ప్రస్తుతం ప్రభుత్వం తీసుకునే కీలక నిర్ణయాలను ఇంతవరకు మీడియాకు తెలియచేస్తున్నారు. ఇప్పుడు అదనంగా ఆరోగ్యశాఖ మంత్రి దినేశ్‌గుండూరావు, రెవెన్యూశాఖ మంత్రి కృష్ణబైరేగౌడ, ఐటీబీటీశాఖ మంత్రి ప్రియాంక ఖర్గే, అటవీశాఖ మంత్రి ఈశ్వర్‌ఖండ్రె, కార్మికశాఖ మంత్రి సంతోష్‌లాడ్‌ను నియమించారు. ఈ ఐదుగురు మంత్రులు ఎప్పటికప్పుడు ప్రభుత్వం తీసుకునే పాలనాపరమైన నిర్ణయాలు, సంక్షేమపథకాల సమాచారాన్ని మీడియాకు అందచేయనున్నారు. ఈమేరకు నగరంలో బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు.


పలు అభివృద్ధి పథకాలకు శంకుస్థాపన



ఇఫ్తార్	: గురువారం సాయంత్రం 06:31
సెహరి	: శుక్రవారం ఉదయం 05:12



తుంగభద్ర నీటి మట్టం :1633 అడుగులు

	ప్రస్తుతం	గత ఏడాది
నీటి మట్టం (అడుగులు)	1583.96	1,598.91
ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు)	000	00
ఔట్ ఫ్లో (క్యూసెక్కులు)	2,025	7,935
సామర్థ్యం (టీఎంసీలు)	6.66	20.15



దగ్ధమవుతున్న మిర్చి సంచులు

మిర్చి సంచుల దగ్ధం

రాయచూరు, మార్చి 13 : విద్యుత్ తీగలు తాకడంతో మిర్చి సంచులు తాకి బూడిదయ్యాయి. 500 సంచుల మిర్చి లోడ్‌తో వస్తున్న లారీకి విద్యుత్ తీగలు తాకడంతో 200కు పైగా బస్తాల మిర్చి పూర్తిగా కాలిపోయింది. బుధవారం ఉదయం జిల్లాలోని దేవదుర్గ తాలూకా యరమసాళ క్యాంప్ క్రాస్ సమీపంలో సంఘటన చోటు చేసుకుంది. నెలల తరబడి కష్టపడి పండించిన పంట ఒక్కసారి అగ్నికి ఆహుతి కావడంతో రైతు బాధ వర్ణనాతీతమైంది. కాగా ఈ ప్రమాదంలో లారీకి గాని, లేదా డ్రైవర్‌కు గాని ఎలాంటి నష్టం జరగకపోగా విద్యుత్ తీగలు తాకి మం టలు రేగిన వెంటనే లోడ్ మొత్తం రోడ్డు పై పారబోశారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కంప్లి, మార్చి 13 : పట్టణంలోని 110 కేవీ విద్యుత్ సరఫరా పరిధిలో మరమ్మతుల కారణంగా గురువారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, ప్రజలు సహకరించాలని అధికారి జే దయానంద్ ప్రకటనలో తెలిపారు.

నేడు గాదెలింగప్ప రథోత్సవం

బళ్లారిరూరల్, మార్చి 13 : తాలుకాలో గురువారం జరగనున్న గూళ్యం గాదెలింగప్ప మహా రథోత్సవం సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తు చేపట్టనున్నారు. కర్ణాటక సరిహద్దు ప్రాంతమైన గూళ్యంలో అత్యంత వైభవంగా జోడు రథోత్సవం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా పీడీ హళ్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రుద్రప్ప, పీడీ హళ్లి ఎస్ఐలు నాగభూషణ, మోకా ఎస్ఐ కాళింగతో పాటు దాదాపుగా 50 మంది సిబ్బందితో బందోబస్తు నిర్వహిస్తున్నట్లు పోలీసు అధికారులు తెలిపారు.

ఫ్లెక్సీల తొలగింపు



ఫ్లెక్సీలను తొలగిస్తున్న పురసభ సిబ్బంది

కంప్లి, మార్చి 13 : రానున్న లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ముందుగానే పట్టణాల్లో ఎలాంటి పార్టీల ఫ్లెక్సీలు లేకుండా ముందు జాగ్రత్తగా వాటిని తొలగించారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు పట్టణంలో పలుచోట్ల నాయకుల ఫ్లెక్సీలను పురసభ సిబ్బంది బుధవారం తొలగించారు. ముఖ్య అధికారి రెడ్డి రాయన్న గౌడ మాట్లాడుతూ జిల్లా అధికారులు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారని, పట్టణంలోని 23 వార్డుల్లోను, ప్రధాన రో డ్లు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఫ్లెక్సీలను తొలగించామన్నారు. అధికారులకు సహకరించాలన్నారు.

ఎంసీఏ, ఎంబీఏ ఫలితాలు విడుదల

అనంతపురం సెంట్రల్, మార్చి 13: జేఎన్‌టీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంసీఏ, ఎంబీఏ పరీక్షల ఫలితాలను విడుదచేశామని బుధవారం డైరెక్టర్ ఆఫ్ ఎవాల్యుయేషన్ కేశవరెడ్డి, సీఈ చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. ఎంసీఏ ప్రథమ సెమిస్టర్(ఆర్21) రెగ్యులర్, సప్లమెంటరీ. (ఆర్20,17) సప్లమెంటరీతోపాటు ద్వితీయ సెమిస్టర్(ఆర్20,21) సప్లిమెంటరీ పరీక్షలను ఫిబ్రవరిలో నిర్వహించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఎంబీఏ ప్రథమ సెమిస్టర్(ఆర్21) రెగ్యులర్, సప్లమెంటరీ. (ఆర్12) సప్లిమెంటరీ ద్వితీయ సెమిస్టర్ (ఆర్21,17) సప్లమెంటరీ పరీక్షలు జరిగాయన్నారు. విద్యార్థులు వారి ఫలితాలకోసం జేఎన్‌టీయూ వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.

బలవుతున్న బాల్యం





- రాష్ట్రంలో అధికమవుతున్న బాల్య వివాహాలు
- టీనేజీలోనే మాతృత్వం.. పెరుగుతున్న మాతాశిశు మరణాలు
- ఆర్‌సీహెచ్ సర్వేలో వెల్లడయిన నిజాలు ● నిరక్షరాస్యత, పేదరికమే కారణం..

బళ్లారి, మార్చి 13(ఆంధ్రజ్యోతి): ఆడపిల్లకు పేదరికం శాపంగా మారింది. వీలయినంత త్వరగా ఆడపిల్లకు పెళ్లి చేసి భారం దింపుకోవాలన్న ఆలోచనతో పేద, మధ్యతరగతి, నిరక్షరాస్యుల తల్లిదండ్రులు ఆలోచిస్తున్నారు. 18 ఏళ్లు నిండా నిండకుండానే కొందరు తల్లిదండ్రులు ఆడపిల్లలకు వివాహం చేసి పంపుతున్నారు. ఏడాది తిరగకుండానే వారు గర్భం దాల్చడం, చిన్నవయసులోనే ప్రసవ వేదన భరించలేక తల్లీ బిడ్డలు మృత్యువాత పడుతున్నారు. మరి కొందరు రక్తహీనత, ఇతర అనారోగ్య సమస్యలు తలెత్తి జీవితం మధ్యలోనే అనారోగ్యం పాలవుతున్నారు. రాష్ట్రంలో ఎక్కువ శతం మూడనమ్మకాలు, పేదరికం అధికంగా ఉన్న ప్రాంతాల్లోనే బాల్యవివాహాలు అధికంగా జరుపుతున్నారని ఇటీవల ఆర్‌సీహెచ్ జాతీయ సంస్థ చేపట్టిన సర్వేలో తేలింది. రాష్ట్రంలో 2022-23 ఏడాదిలో ఏప్రిల్-మార్చి నెలలో 13,477 మంది బాలికలు గర్భిణులు అయినట్లు ఆర్‌సీహెచ్ రిపోర్టులో పేర్కొంది, బెంగళూరు నగరం లో 1,334 బాలికలు గర్భం దాల్చారని సర్వేలో తేలింది, అలాగే బెల్గాంలో 986 మంది, బళ్లారిలో 966 మంది బాలికలు గర్భిణీలు అయ్యారని సర్వేలో పేర్కొంది. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అంగన్‌వాడీ ఉద్యోగుల ద్వారా ఆర్‌సీహెచ్ సమగ్ర నివేదిక సంపాదించింది. వయస్సు తక్కువ కారణంగా వారు మృత్యువాత పడుతున్నట్లు నివేదికలో పేర్కొంది. అలాగే రాష్ట్రంలో సగటున తల్లీబిడ్డ మరణాలు 2022-23 ఏడాది సగటున 435 జరిగినట్లు తేలింది. ఇలా బాల్యవివాహాలు చేసిన వారి వివరాలు పరిశీలిస్తే ఇందులో సరాసరి 458 కుటుంబాలు పూర్తీ పేదరికంగానూ, 250 కుటుంబాలు నిరక్షరాస్యత కారణంగానూ ఆడపిల్లలకు వివాహాలు చేశారని సర్వేలో తేలింది. ఇది కేవలం ఉదాహరణ మాత్రమే ఇలా రాష్ట్రంలో ని పూర్తీ నవాబుల పాలనలో కొనసాగిన బీదర్, యాదగిరి, కలబురిగి, రాయచూరు, బెలగామ్, బళ్లారి, లాంటి జిల్లాలో ఇప్పటికీ ఆడపిల్లలకు బాల్య వయస్సులోనే వివాహాలు చేస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు, ఆరోగ్య సంక్షేమ శాఖ అధికారులు కూడా వాటిని అరికట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. కానీ ప్రయోజనం లేకుండా పోతుందని, తల్లిదండ్రులు ఆడపిల్లల భవిస్యత్తు దృష్టిలో ఉంచుకుని 21 సంవత్సరాల వయస్సు నిండాక వివాహం చేయాలని పలు సంఘ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు కోరుతున్నాయి.





లబ్ధిదారులకు రుణమంజూరు పత్రాలు అందజేస్తున్న ఏడీసీ మహ్మద్ జుబేరా

అన్ని వర్గాల అభ్యున్నతే కేంద్రం లక్ష్యం

- జిల్లా అదనపు కలెక్టర్ మహమ్మద్ జుబేరా
- పీఎం సూరజ్ రుణమంజూరు పత్రాల పంపిణీ

బళ్లారి సిటీ, మార్చి 13: సమాజంలోని అంత్యంత అణగారిన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా కేంద్ర పథకాలు రూపొందించారని జిల్లా అదనపు కలెక్టర్ మహమ్మద్ జుబేరా పేర్కొన్నారు. బుధవారం దేశవ్యాప్తంగా చేపట్టిన ప్రధానమంత్రి సాజిబ్ ఉత్థాన్ , రోజ్‌గార్ బేసిస్ జనకళ్యాణ్ (పీఎం-సూరజ్) జాతీయ పోర్టల్‌ను ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్ ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్దిదారులను ఉద్దేశించి మాట్లాడిన ప్రధాని షెడ్యూల్ కులాలు, వెనుకబడిన తరగతుల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అనంతరం జాతీయ కార్పోరేషన్ల పథకం (షెడ్యూల్ కులాలు, సఫాయి కర్మచారిలు, వెనుకబడిన తరగతులు) అబ్దిదారులతో వీడి యో ఇంటర్వ్యూ నిర్వహించి అబ్దిదారుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంక్ జిల్లా గ్రిడ్ మేనేజర్ సోమనగౌడ ఐనాపూర్ మాట్లాడుతూ పీఎం సూరజ్ సామాజిక అభ్యున్నతి, ఉపాధి, ప్రజా సంక్షేమంపై ఆధారపడిన జాతీయ పోర్టల్ అన్నారు. అర్హులైన అభ్యర్థులు ఈపోర్టల్ ద్వారా రూ.15లక్షల వరకు రుణాలు పొంద వచ్చన్నారు. ఈ-పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. పీఎం సూరజ్ కింద అర్హులైన వ్యక్తులకు బ్యాంకులు, నాన్‌బ్యాకింగ్ ఫైనాన్స్ కంపెనీలు, మైక్రో ఫైనాన్స్ సంస్థలు, ఇతర సంస్థల ద్వారా రుణాలు అందజేస్తున్నట్లు తెలిపారు. కేంద్రప్రభుత్వ పథకాల కింద సౌకర్యాలు పొందిన 30మంది లబ్దిదారులకు రుణాల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా జిప్ ఉప కార్యదర్శి గిరిజాశంకర్, కర్ణాటక గ్రామీణ బ్యాంక్ రీజినల్ మేనేజర్ గిరెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు సతీశ్, వెనుకబడిన తరగతుల సంక్షేమాధికారి జలాలప్ప, దేవరాజు అరుసు, వెనుకబడిన తరగతుల అభివృద్ధి సంస్థ బీమప్ప, జిల్లాస్థాయిలోని వివిధ శాఖల అధికారులు , లబ్ధిదారులు , సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలకు సర్టిఫికెట్ల పంపిణీ

కంప్లి, మార్చి 13 : తాలుకా పరిధిలోని ఎమ్మిగనూరు గ్రామంలో మహిళలకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ధర్మస్థళ గ్రామీణాభివృద్ధి పథకం కింద బీసీ ట్రస్టు సావిత్రిబాయి పూలే జ్ఞాన వికాస కేంద్రం ద్వారా 30 మంది టైలరింగ్ శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ అధ్యక్షురాలు శారదా జడేమూర్తి కుట్టుమిషన్లు సద్వినియోగం చేసుకుని మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలన్నారు. ధర్మస్థళ గ్రామీణాభివృద్ధి యోజన అధికారి హాలప్ప మాట్లాడుతూ కుటుంబానికి అండగా ఉండవచ్చన్నారు. వారితో పాటు అధికారి రేఖ, శివన్నగౌడ, రామప్ప, విగ్నేష్, గీత, బసవరాజు, లక్ష్మీ, వహీదా, వన్నూరు పాల్గొన్నారు.



సర్టిఫికెట్లు పొందిన మహిళలు

పబ్లిక్ పరీక్షలను రద్దు చేయాలి : ఏఐడీఎస్ఓ



జిల్లాకలెక్టర్ కార్యాలయం ఎదుట ఏఐడీఎస్ఓ సభ్యుల నిరసన

బళ్లారి సిటీ, మార్చి 13: ప్రస్తుత విద్యా సంవత్సరం 5,8,9 తరగతుల పబ్లిక్ పరీక్షలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐడీఎస్ఓ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లాకలెక్టర్ కార్యాలయం ఎదుట బుధవారం నిరసన వ్యక్తపరిచారు. ఈసందర్భంగా ఏఐడీఎస్ఓ జిల్లా కార్యదర్శి కంబాలి మంజునాథ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పరీక్షలను తాత్కాలికంగా నిలిపివేసి పరీక్షలను వాయిదా వేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఒకవైపు పరీక్షను రద్దు చేయాలని కోర్టు ఆదేశాలు ఇస్తున్నా, పరీక్ష నిర్వహించాలన్న పట్టుదలతో ప్రభుత్వం ఉందన్నారు. విద్యార్థుల ప్రయోజనాల దృష్ట్యా ఈవిద్యాసంవత్సరం పరీక్షలను రద్దు చేసి, ఎరీక్షలను ప్రజాస్వామ్య పద్దతిలో నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా ఏఐడీఎస్ఓ జిల్లా అధ్యక్షుడు కే. ఈరన్న, ఉపాధ్యక్షురాలు ఎం.శాంతి, ఉమప్రమోద్,ఏఐడీఎస్ఎవి సభ్యులు గణేశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతుల ప్రయోజనార్థమే చెక్‌డ్యామ్‌లు: ఎమ్మెల్యే



భూమిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే గణేష్

కంప్లి, మార్చి 13 : రైతుల ప్రయోజానార్థం అడవుల్లో చెక్‌డ్యామ్‌లు ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే జేఎన్ గణేష్ పేర్కొన్నారు. చిన్న నీటి పారుదల, అంతర్జల అభివృద్ధి ఆధ్వర్యంలో మెట్రి అడవుల్లో బుధవారం రూ. 1.20 కోట్లతో నిర్మించనున్న చెక్‌డ్యామ్‌లకు ఎమ్మెల్యే భూమిపూజ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో రోడ్లు, పాఠశాల అభివృద్ధి, మురికికాలువలు, అంగన్‌వాడీల అభివృద్ధితో పాటు చెక్‌డ్యామ్‌ల ఏర్పాటుకు తమ ప్రభుత్వం ముందుందన్నారు. కార్యక్రమంలో బా లాంజనేయులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాసరావు, సుధీర్, సత్యప్ప, పరశురామ, జడ మహదేవప్ప, ఉమేష్, మాంతేష్, కుమారస్వామి, గంగాధర, తిమ్మప్ప, గిరీష్, జడెప్ప, ఉప్పర నాగరాజు, గ్రామ పంచాయతీ సభ్యులు, అంజినప్ప, ఏఈఈ శ్రీనివాస్, విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ పంచాయతీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై అధికారులు స్పందించాలి



ఫిర్యాదులు స్వీకరిస్తున్న లోకాయుక్త సీఐ సంగమేశ్

సిరుగుప్ప, మార్చి 12: ప్రజల సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించాలని లోకాయుక్త అధికారులు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులకు సూచించారు. బుధవారం సిరుగుప్ప పట్టణం శిశు అ భివృద్ధి యోజన కార్యాలయంలో లోకాయుక్త అధికారులు ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. తాలుకాలోని రోడ్లు బాగు చేయాలని, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని, పంట పొలాలకు సంబంధించి సమస్య పరిష్కారం చేయాలని, పీడబ్ల్యూడీ అధికారులు వివిధ సమస్యలపై స్పందించడం లేదని ఫిర్యాదుదారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా లోకాయుక్త అధికారి సంగమేశ మాట్లాడుతూ ప్రభుత్వ శాఖాధికారులు ప్రజాసమస్యలపై పట్టించుకోకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ షంషాలం, పీడబ్ల్యూడీ ఏఈఈ సన్నన్న గౌడ, డిపో మేనేజర్ తిరుమలేష, వివిధ ప్రభుత్వ శాఖ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

కొళగల్లులో మౌలిక సౌకర్యాలు కల్పించండి : డీవైఎఫ్ఐ

బళ్లారి గాంధీనగర్, మార్చి 13: తాలూకా పరిధిలో కొళగల్లు గ్రామ ప్రజలు కనీస వసతలు లేక విలవిలలాడు తున్నారని, అవసమైన తాగునీటి సరఫరా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని భారత్ ప్రజా టనత్తాత్మక యువజన ఫెడరేషన్ (డీవైఎఫ్ఐ) పేర్కొంది. బుధవారం స్థానిక పత్రికా భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు యు.ఎర్రిస్వామి మాట్లాడుతూ గ్రామంలో సుమారు 250 కుటుంబాలు 15వేలకు పైగా జనాభా ఉన్నా మౌలిక సౌకర్యాలు కరువయ్యావన్నారు. ప్రజా సమస్యలపై అధికారులు, నాయకులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. తాగునీటి సరఫరా చెరువు నిర్వహణ లేకపోవడంతో నీరు పచ్చగా మారిందని, ఫిల్టర్ బెడ్లు అపరిశుభ్రంగా మారి ప్రజలు అనారోగ్యం భారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో మాత్రమే కనిపిస్తున్న ప్రజా ప్రతినిధులు ఇంతవరకు గ్రామం వైపు తిరిగి చూడలేదని ఆరోపించారు. బహు గ్రామ తాగునీటి సరఫరా కోసం 200 ఎకరాలకు పైగా భూమిని కేటాయించారని, అయితే ఇంతవరకు చెరువు నిర్మాణానికి సంబంధించి కార్యరూపం దాల్చలేదన్నారు. గ్రామంలో ఉన్న శుద్దనీటి యూనిట్‌లు చాలా రోజుల నుంచి మూతబడ్డాయని, వీటిని మరమ్మతులు చేయడంలో గ్రామ పంచాయతీ అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో ఉపాధ్యక్షుడు బైల హనుమప్ప, తాలూకా కార్యదర్శి హడ్లిగి ఎర్రిస్వామి, గ్రామ ప్రముఖులు మస్తాన్ సాబ్, కె.శివానంద ఉళ్ళూరు, యు.సిద్ధప్ప, యు.వీరేస్, హెచ్.రమేష్, మల్లికార్జున, కె.రాజశేఖర్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎర్రిస్వామి

పోలీసుశాఖ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం



కేక్ కట్ చేస్తున్న ఎస్పీ రంజిత్ కుమార్ బండారు, మహిళా పోలీస్ అధికారులు

బళ్లారి సిటీ, మార్చి 13: అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా బుధవారం జిల్లాపోలీసు కార్యాలయంలో జిల్లాపోలీసుశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని మహిళాఅధికారులు, సిబ్బందికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మహిళా సిబ్బందిని జిల్లాపోలీసు సూపరింటెండెంట్ రంజిత్ కమార్ బండారు అభినందించారు. ఇదే సందర్భంగా పోలీస్‌స్టేషన్‌లు, కార్యాలయాలు, యూనిట్లతో ప్రతిభ కనబరిచిన సిబ్బందికి నగదు బహుమతులు,ప్రశంసా పత్రాలతో సత్కరించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న హగరి వ్యవసాయ పరిశోధనా కేంద్రం ఆహార విజ్ఞాన శాస్త్రవేత్త శిల్ప మాట్లాడుతూ మహిళలు విధి నిర్వహణతో పాటు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలన్నారు. ఇద్దరు మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ నటరాజ, అధికారులు పాల్గొన్నారు.

డాక్టర్ అరుణ కామినేనికి సన్మానం

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మంగళవారం నగరంలోని విమ్స్ ఆసుపత్రిలో వైద్య కళాశాలలో ప్రముఖ వైద్యురాలు ,సమాజ సేవకురాలు డాక్టర్ అరుణ కామినేనిని ఘనంగా సత్కరించారు.

హోసూరు జోన్

చెత్త సేకరణ సమస్యలపై హెల్ప్‌లైన్

హోసూరు మార్చి 13: హోసూరు కార్పొరేషన్‌లోని అన్ని వార్డుల్లో ఇంటింటి నుంచి చెత్త సేకరణకు సంబంధించి హెల్ప్‌లైన్ ఏర్పాటు చేశారు. స్వచ్ఛతా పనులు, జీవామృతం, నాన్ డిగ్రేడబుల్ చెత్త సేకరణ, వీధుల శుభ్రతతో పాటు అన్ని పనులను ప్రైవేట్ సంస్థలకు అప్పగించారు. ప్రైవేట్ సంస్థ విధులలో లోపాలు, సమస్యలు ఉంటే ఫిర్యాదు చేసేందుకు కార్పొరేషన్ కార్యాలయంలో టోల్‌ఫ్రీ నెంబరు ఏర్పాటు చేశారు. బిఎంఎం 18005990447, 9042298901 కు కాల్ చేయవచ్చు. 24 గంటల్లో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని, ప్రజలు వినియోగించుకోవచ్చని హోసూరు కార్పొరేషన్ కమీషనర్ స్నేహా తెలిపారు.

మహిళ మృతదేహం లభ్యం

హోసూరు, మార్చి 13: హోసూరు సరిహద్దులోని బెంగళూరు గ్రామీణ శివారులో ఓ మహిళ మృతదేహాన్ని గుర్తించారు. అత్తిబెలె సమీపంలోని ఐదు అంతస్థుల అపార్ట్‌మెంట్‌లో నాల్గవ అంతస్థులో ఓ ఇంటి బెడ్‌రూంలో కుళ్లిన స్థితిలో మహిళ మృతదేహం ఉన్నట్టు గుర్తించారు. తీవ్ర దుర్గంధం వస్తుండడంతో స్థానికులు సూర్యనగర్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. ప్రాథమిక విచారణలో ఒడిస్సా రాష్ట్రానికి చెందిన సప్పన్‌కుమార్ ఉన్నట్టు గుర్తించారు. దాదాపు ఐదురోజులక్రితం మహిళ హత్యకు గురై ఉంటుందని, గదిలో మద్యం సీసాలు, ఆహారపొట్లాలు చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. సప్పన్‌కుమార్‌కోసం పోలీసులు గాలింపు చేపట్టారు.

జాతీయ దంతవైద్యుల దినోత్సవం

బళ్లారి సిటీ, మార్చి 13: ఇండియన్ డెంటల్ అసోషియేషన్, బళ్లారి శాఖ ఆధ్వర్యంలో నగరంలోని రూట్స్ పబ్లిక్ స్కూల్లో జాతీయ దంత వైద్యుల దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ దంత వైద్యులు డాక్టర్. శేషగిరిరావు మాట్లాడుతూ 1970 వ దశకం నుంచి ఇప్పటి వరకు రాలిపోయిన దంతాలను సరిచేయడం, దంతాల బంధం లాంటి దంత వైద్యంలో సాంకేతికత పెరిగి, ఎన్నో అధునాతన పద్దతులు అందు బాటులోకి వచ్చాయన్నారు. డా. మధుసూధనరెడ్డి దంత దినోత్సవాన్ని గురించి వివరించారు. ఈసందర్భంగా మధుసూదనరెడ్డి, కార్యదర్శి శ్రీధరరెడ్డి, రాజీవ్ , ప్రశాంత్ డా. మంజునాథ్, పాల్గొన్నారు.

వర్షం కోసం దుగ్గమ్మకు పూజలు

హోసూరు, మార్చి 13: వర్షం కురవాలని కోరుతూ పురాతనమైన, వందలాది సంవత్సరాల చరిత్ర కల్గిన దుగ్గమ్మ ఆలయంలో విశేషపూజలు నిర్వహించారు. ఇప్పటికే సరైన వర్షాలు లేక భూగర్భజలాలు అడుగంటాయి. ఏప్రిల్, మే నెలల్లో నీటి కోసం ప్రజలు ఇంకా తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. హోసూరు రామనాయకన్ సరస్సును రాజు నిర్మించిన వెయ్యేళ్ల చరిత్ర కలిగిన దుగ్గమ్మ ఆలయంలో వర్షం కురవాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం హోసూరు లేక్ స్ట్రీట్ మంద మారియమ్మ దేవాలయం ట్రస్ట్ ప్రజలు పూరాతన ఆలయాలలో పూజలు నిర్వహించారు. దుగ్గమ్మ అమ్మవారికి నైవేద్యం సమర్పించి మేకలను బలి ఇచ్చి పూజలు నిర్వహిస్తే తప్పక వర్షం కురుస్తుందనే విశ్వాసం ఉంది. విశేషపూజల్లో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



అలంకరణలో దుగ్గమ్మ అమ్మవారు

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి : కలెక్టర్

హోసూరు (కృష్ణగిరి) మార్చి 13: ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సరయు పిలుపునిచ్చారు. బుధవారం పలువురు లబ్ధిదారులకు ప్రభుత్వం అందజేసే కిట్లను అధికారులు అందజేశారు. కృష్ణగిరి జిల్లా శూలగిరి సర్కిల్ సెంబరసనపల్లిలో వివిధ పథకాలకు సంబంధించి 113మందికి రూ.13.63 లక్షల విలువైన సంక్షేమాలను అందజేశారు. సమావేశానికి కలెక్టర్ సరయు నేతృత్వం వహించారు. రెవెన్యూ గ్రామీణాభివృద్ధి, ఉద్యానవ న, వ్యవసాయ, సాంఘిక సంక్షేమ శాఖ, దివ్యాంగుల సంక్షేమ శాఖ, పశుసంవర్ధక, ఆరోగ్యశాఖ, వెనుకబడినవర్గాల సంక్షేమశాఖ, ఆది ద్రావిడర్ సంక్షేమ శాఖ, సమగ్ర శిశు అభివృద్ధి తదితరశాఖల అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాసంబంధాల శిబిరంలో వివిధ శాఖల అధికారులు పాల్గొని ఆయాశాఖల ద్వారా అమలవుతున్న పథకాలను వివరిస్తారన్నారు. గ్రామసభల తరహాలో ఇవి ఉంటాయన్నారు. ఏ ఏ పథకానికి ఎలా దరఖాస్తు చేసుకోవాలో వివరిస్తారన్నారు. ప్రస్తుతం కృష్ణగిరి జిల్లాలో వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో ముందస్తు చర్యగా అదనపు బోరు బావులు, ఓవర్ హెడ్ ట్యాంకులు, పైప్‌లైన్లు ఏర్పాటు చేస్తున్నారన్నారు. ప్రజలు తాగునీటని వృథా చేయకుండా పొదుపుగా వాడాలన్నారు. నీటి లీకేజీ సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఇళ్లలో ఏసీలు, ఫ్యాన్‌ల వాడకం పెరిగిందని అవసరం లేనప్పుడు ఆఫ్ చేయడం ద్వారా విద్యుత్ ఆదాకు సహకరించాలన్నారు. ప్రస్తుతం 12 వ తరగతులకు పరీక్షలు జరుగుతున్నాయని, 10వ తరగతి పరీక్షలు కూడా ప్రారంభం కానున్న తరుణంలో విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు మరింతశ్రద్ధ చూపాలన్నారు. కాగా బాల్య వివాహాల నియంత్రణకు ప్రజలు సహకరించాలన్నారు. సమావేశంలో ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్, పన్నీర్‌సెల్వం, శేఖరన్, పద్మలత, మురుగేశన్, గీతారాణి, తాడ్కో జనరల్ మేనేజర్ వేల్ మురుగన్, రాజమోహన్, శివశంకరి, శక్తివేల్, రమేశ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు కిట్లు అందజేస్తున్న కలెక్టర్ సరయు

బీజేపీ ఇంటింటి ప్రచారం

సిరుగుప్ప, మార్చి 13 : రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి మద్దతివ్వాలని నగరసభ మాజీ అధ్యక్షులు ఈరణ్ణ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. బుధవారం సిరుగుప్ప పట్టణం 16వ వార్డులో చేపట్టిన ప్రచారంలో ప్రధాని నరేంద్రమోదీ విజయాలను ప్రజలకు వివరించారు. దేశం మరింత అభివృద్ధి చెందాలంటే బీజేపీకి మద్దతివ్వాలన్నారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

యువత దురలవాట్లకు దూరంగా ఉండాలి

- జేడీఎస్ జిల్లా అధ్యక్షుడు మీనల్లి తాయన్న



మీనళ్లి తాయన్నను సన్మానిస్తున్న కార్యకర్తలు

బళ్లారి సిటీ, మార్చి 13: యువత దురలవాట్లకు దూరంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జేడీఎస్ పార్టీ జిల్లాధ్యక్షుడు మీనల్లి తాయన్న పిలుపునిచ్చారు. బుధవారం పార్టీ కార్యక్రమంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ యువతలో దురలవాట్ల కారణంగా రోజురోజుకూ అనారోగ్యం పాడవుతుందని, 28శాతం మంది క్షయవ్యాధితో, 32శాతం మంది కేన్సర్‌తో, 31 శాతం మంది ఊపిరితిత్తుల సమస్యలు, గుండెపోటుతో 20శాతంమంది మరణిస్తున్నట్లు తెలిపారు. దీనిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఈసందర్భంగా జేడీయస్ పార్టీ యువజన కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

నేటి ప్రముఖులు


పోర్ట్రైట్ ఆర్టిస్ట్ కే.శే. శంకరనారాయణ కాయ్...

కొక్కొండ వెంకటరత్నం పంతులు (జయంతి)



కొక్కొండ వెంకటరత్నం పంతులు 1842 మార్చి 14న గుంటూరు జిల్లా వినుకొండలో జన్మించారు. కవి, నాటక రచ యిత, పత్రికా సంపా దకుడు, ఉపాధ్యాయుడు, సంగీతజ్ఞుడు. గ్రాంధి కమే మాట్లాడేవారు. మహామహోపాధ్యాయ బిరుదు పొందిన ఆధునికాం ధ్రులలో రెండో వ్యక్తి, ఆంధ్రభాషా జాన్సన్ అనే గౌరవం కూడా పొందారు. ఆంధ్ర వాఙ్మయంలో నవ యుగ ప్రవర్తకత్రయంలో (చిన్నయ సూరి, వెంకట రత్నము, వీరేశలింగము) ఈయన మధ్యమ స్థానాన్ని పొందారు. సుదీర్ఘకాలం తెలుగు పండితులుగా పని చేశారు. ఆంధ్రభాషా సంజీవిని అనే పత్రికను స్థాపించి 20 సంవత్సరాలు నడిపాడు. సంస్కృత నాటకాలను అనువదించడంలో పద్యానికి పద్యం, గద్యానికి గద్యం వరుసగా వ్రాసే పద్ధతిని ఆయనే ఏర్పరిచారు. ఈ పద్ధతి నేటికీ అనుసరించబడుతోంది. 1915 డిసెంబరు 14న కన్నుమూశారు.

ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ (జయంతి)



జర్మనీ దేశానికి చెందిన భౌతిక శాస్త్రవేత్త ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ 1897 మార్చి 14న జన్మించారు. ఆధునిక భౌతికశాస్త్రానికి మూల మైన రెండు సిద్ధాంతా ల్లో ఒకటైన జనరల్ థియరీ ఆఫ్ రిలెటివిటీ (సాధారణ సాపేక్షత)ను ప్రతిపాదించారు. తత్వశాస్త్రంలో ప్రభావ వంతమైన కృషి చేశారు. మాస్ ఎనర్జీ ఈక్వివలెన్స్ ఫార్ములాను కనిపెట్టారు. ప్రపంచంలోనే అత్యంత ప్రముఖ ఫార్ములాగా గుర్తింపు పొందింది. క్వాంటం థియరీ పరిణామ క్రమానికి ముఖ్యమైన ఫొటో ఎలక్ట్రిక్ ఎఫెక్ట్‌ను కనిపెట్టారు. 1921లో నోబెల్ పురస్కారం అందుకున్నారు. 1955 ఏప్రిల్ 18న కన్నుమూశారు.

కేవీ మహదేవన్ (జయంతి)



కేవీ మహదేవన్ 1917 మార్చి 14న తమిళనాడు రాష్ట్రం నాగర్‌కోయిల్ ప్రాంతంలో జన్మించారు. దక్షిణ భారత దేశంలో జాతీయ స్థాయిలో ఉత్తమ సంగీత దర్శకుడి పురస్కారం అందుకున్న తొలి వ్యక్తి. ఆరంభంలో కొన్ని చిత్రాల్లో జూనియర్ ఆర్టిస్ట్‌గా నటించారు. తర్వాత మిత్రుల సలహాతో సంగీత దర్శకుడు ఎస్‌వీ వెంకట్రామన్ దగ్గర సహాయకులుగా చేరారు. సంగీతంలో రాణించారు. ఎక్కువగా కవి పాట రాశాక స్వర పరిచేవారు. మంచి మనసులు సినిమాలో ఆయన స్వరపరిచిన 'మామ మామ' అనే పాట బహుళ ప్రజాదరణ పొందింది. శంకరాభరణం సినిమాకు జాతీయ ఉత్తమ సంగీత దర్శకుడి పురస్కారం పొందారు. శాస్త్రీయ సంగీతాన్ని సినిమా సంగీతంతో మిళితం చేసే ఒరవడికి ఆద్యుడిగా భావిస్తారు. స్వరబ్రహ్మ, సంగీత చక్రవర్తి, కందన్ కరుణై తదితర పురస్కారాలు అందుకున్నారు. 2001 జూన్ 22న కన్నుమూశారు.

నాయని కృష్ణకుమారి (జయంతి)



ప్రముఖ తెలుగు రచయిత్రి నాయని కృష్ణకుమారి 1930 మార్చి 14న గుంటూరు జిల్లాలో జన్మించారు. తండ్రి సుబ్బారావు నుంచి సాహిత్యంపై అభిలాష పెంచుకుని 18ఏళ్లకే 'ఆంధ్రుల కథ' అనే పుస్తకాన్ని రచించారు. ఆ పుస్తకాన్ని అప్పట్లోనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠ్యపుస్తకంగా తీసుకుంది. ఉస్మానియా యూనివర్సిటీలో లెక్చరర్‌గా కెరీర్‌ను ప్రారంభించి రీడర్‌గా, ప్రొఫెసర్‌గా, అనంతరం పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీకి వైస్‌చాన్స్‌లర్‌గా వ్యవహరించారు. తెలుగు జానపద సాహిత్యంలో పీహెచ్‌డీ అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ పురస్కారం, గృహలక్ష్మి స్వర్ణకంకణం గౌరవాలు అందుకున్నారు. 2016 జనవరి 30న కన్నుమూశారు.

ఫరీదా జలాల్ (పుట్టినరోజు)



ఫరీదా జలాల్ 1949 మార్చి 14న న్యూఢిల్లీలో జన్మించారు. పలు సినిమాలు, టీవీ సీరియళ్లలో నటించారు. సహాయ నటిగా గుర్తింపు పొందారు. భర్త తబ్రెజ్ బర్మావర్ కూడా నటుడే. ఆయన 2003 సెప్టెంబరులో కన్నుమూశారు. నాలుగు ఫిల్మ్‌ఫేర్ అవార్డులు, ఇతర గౌరవాలు అందుకున్నారు. 50ఏళ్లలో 200కుపైగా సినిమాలలో నటించారు. ఆరాధన, కభీ ఖుషీ కభీ గమ్, దిల్‌వాలే దుల్హనియా లేజాయంగే' సినిమాలు ఎంతో గుర్తింపు తెచ్చాయి.

అమీర్‌ఖాన్ (పుట్టినరోజు)



దేశ ప్రముఖ నటులలో ఒకరైన 'పద్మభూషణ్' పురస్కార గ్రహీత మహ్మద్ అమీర్ హుసేన్ ఖాన్ 1965 మార్చి 14న బాంబేలో జన్మించారు. 30 ఏళ్ల కెరీర్‌లో నటుడిగా, దర్శ కుడిగా, నిర్మాత గా వ్యవహరిం చారు. బుల్లితెరపై హోస్ట్‌గా వ్యవహరించారు. 9 ఫిల్మ్‌ఫేర్, 4 నేషనల్ ఫిల్మ్ అవార్డులు, పద్మశ్రీ సహా ఉన్నతమైన పురస్కారాలు అందుకున్నారు. ఆయన నటించిన 'లగాన్' సినిమా ఆస్కార్‌కు నామినేట్ అయ్యింది. కాగా సామాజిక కార్యక్రమాలతో మానవతావాదిగా కూడా పేరొందారు.

కురుబరహళ్లి డెయిరీ అధ్యక్షుడిగా శ్రీనివాసప్ప

శిడ్లఘట్ట, మార్చి 13 : తాలూకాలోని కురుబరహళ్లి గ్రామ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం అధ్యక్షుడిగా శ్రీనివాసప్ప ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జేడీఎస్ మద్దతుదారులైన సంఘం డైరెక్టర్‌లు వెంకటేశప్ప, వెంకట కృష్ణప్ప, వెంకటలక్ష్మమ్మ, శివణ్ణ, మంజునాథ్‌లతో ఎమ్మెల్యే రవికుమార్‌ను బుధవారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. తమ విజయానికి సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. నూతన అధ్యక్షులు, పదాధికారులను ఎమ్మెల్యే ప్రశంసించారు. ఈ సందర్భంగా జేడీఎస్ నాయకులు బైరారెడ్డి, దేవరాజ్, చలపతి, దేవప్ప, వెంకటేశప్ప, శివకుమార్, బావరెడ్డి, బచరెడ్డి, మునియప్ప తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజలకు మోదీ గ్యారెంటీలపై విశ్వాసం

» మహారాష్ట్ర డీసీఎం దేవేంద్ర ఫడ్నవీస్

బెంగళూరు, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): కర్ణాటక ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ గ్యారెంటీ పథకాలపై విశ్వాసం ఉందని మహారాష్ట్ర డీసీఎం దేవేంద్ర ఫడ్నవీస్ అభిప్రాయపడ్డారు. దక్షిణకన్నడ జిల్లా మంగళూరులో మంగళవారం ఆయన పారిశ్రామికవేత్తల సదస్సులో భాగస్వామ్యులయ్యారు. ఇదే సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన గ్యారెంటీ పథకాలు సంపూర్ణంగా విఫలమయ్యాయన్నారు. కర్ణాటక ప్రజలు ప్రధాని పట్ల ప్రత్యేకమైన నమ్మకం కలిగి ఉన్నారన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో అత్యధిక స్థానాలు సాధిస్తారన్నారు. ఆందోళన కలిగించే స్థితిలో ఉన్న భారత ఆర్థిక వ్యవస్థను ప్రధాని మోదీ పదేళ్లలో సుస్థిరం వైపు తీసుకొచ్చారన్నారు. రానున్న కొన్నేళ్లలోనే ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థికశక్తిగా ఎదుగుతుందన్నారు. శక్తివంతమైన ఆర్థికవ్యవస్థకు మోదీ మోడల్ అజెండా కీలకమైనదన్నారు. 2014కు ముందు దేశ ఆర్థిక పరిస్థితి అయోమయంగా ఉండేదన్నారు. ఇదే విషయాన్ని అంతర్జాతీయ సంస్థలు నివేదికల్లో ప్రస్తావించాయన్నారు. ప్రస్తుతం అవే సంస్థలు భారత ఆర్థికతపై ప్రపంచస్థాయిలో దూసుకుపోతోందని సూచికలు అందిస్తున్నాయన్నారు. దేశ సరిహద్దులోనూ శాశ్వతమైన రోడ్ల నిర్మాణం జరిగిందన్నారు. దేశంలో 98శాతం మొబైల్స్ ఉత్పత్తి అవుతున్నాయని, ఎగుమతి పెరిగిందన్నారు. ప్రధాని మోదీ నేతృత్వంలో కొనసాగుతున్న దేశ అభివృద్ధిని అడ్డుకోవడం ఎవరితరం కాదన్నారు. పాక్ ఆక్రమిత కశ్మీర్ భారత్‌పరం కానుందన్నారు. సంయుక్త కశ్మీర్‌లోకి చేరాల్సి ఉందని, ఇప్పటికే దేశమంతటా ఇదే విషయమై చర్చలు సాగుతున్నాయన్నారు. దేశద్రోహ, దేశ వ్యతిరేకత గురించి నినాదాలు, మాట్లాడేవారిపట్ల



ప్రసంగిస్తున్న మహారాష్ట్ర డీసీఎం దేవేంద్ర ఫడ్నవీస్

కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. ప్రస్తుతం ఉన్న చట్టాల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలు ఆరంభంలోనే నియంత్రించాలని, ఆ తర్వాత కేంద్రప్రభుత్వం చర్యలు తీసుకునేందుకు వీలుంటుందన్నారు. ఎన్నికలవేళ ఐఎన్‌డీఐఏ అలయెన్స్ ఏర్పాటు చేసుకున్నారని, దేశానికి మద్దతుగా ఎవరు ఉన్నారు, వ్యతిరేకంగా ఎవరు వ్యవహరిస్తున్నారనేది ఎన్నికలవేళ గుర్తుంచుకుని ఓటు వేయాలన్నారు. ఎంపీ నళిన్‌కుమార్ కటీల్, పరిషత్ ప్రతిపక్షనేత కోట శ్రీనివాస పూజారి సహా పలువురు పాల్గొన్నారు.

నేటి నుంచి టీన్ ఇండీ ఫిల్మ్ అవార్డుల వేడుక



ఆహ్వాన పత్రికల విడుదల కార్యక్రమంలో ప్రముఖులు

బెంగళూరు, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): బెంగళూరులోని ఆర్‌వీ విశ్వవిద్యాలయం విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన టీన్ ఇండీ ఫిల్మ్ అవార్డులు (టిఐఎఫ్ఏ) మూడో ఎడిషన్ మార్చి 14 నుంచి 17 వరకు జరుగనుంది. జయనగర్ మూడో బ్లాక్‌లోని ఆర్‌వీ యూనివర్సిటీ క్యాంపస్‌లో జరిగే ఈ వేడుకకు బెంగళూరులోని ఆస్ట్రేలియన్ కాన్సులేట్ జనరల్ హిలరి మెక్‌గెచి, డిప్యూటీ కాన్సులేట్ జనరల్ డా.హ్యాంగ్ మిన్ కిమ్ ముఖ్యఅతిథులుగా హాజరు కానున్నారు. ఈ సారి ఆస్ట్రేలియా ఫోకస్ దేశంగా ఉంటుందని నిర్వాహకులు మీడియాకు చెప్పారు. ఈ వేడుకల ఆహ్వాన పత్రికలను నగరంలో బుధవారం లాంఛనంగా విడుదల చేశారు. చలనచిత్ర రంగంలో భారత ఆస్ట్రేలియా దేశాల మధ్య బంధం మరింత బలోపేతం కానుందని ఆకాంక్షించారు. టిఐఎఫ్ఏ సన్నాహక సభలో బెంగళూరు అంతర్జాతీయ చలన చిత్రోత్సవ ఆర్ట్ డైరెక్టర్ ఎన్ విద్యాశంకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జాతీయవిద్యా సమితి ట్రస్టీ మాయా చంద్ర, ఆర్‌వీవీ వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ వైఎస్ఆర్.మూర్తి, స్కూల్ ఆఫ్ ఫిల్మ్ మీడియా, క్రియేటివ్ ఆర్ట్స్ డీన్ ప్రొఫెసర్. పియూష్ రాయ్ తదితరులు గౌరవ అతిథులుగా హాజరయ్యారు. టిఐఎఫ్ఏకు 2024 సంవత్సరానికి గాను ఆస్ట్రేలియా నుంచి మొత్తం 14 అత్యుత్తమ చిత్రాలు ఎంపికైనట్లు నిర్వాహకులు వెల్లడించారు. ప్రఖ్యాత దర్శకురాలు నైనా సేన్ దర్శకత్వం వహించిన ది సాంగ్ కీపర్స్ ఈ ఉత్సవాల తొలి చిత్రంగా ప్రదర్శింపబడుతోంది. ఆరు ఖండాలకు చెందిన 30 దేశాల నుంచి మొత్తం 300 చలన చిత్రాలు ఈ సారి ఉత్సవానికి ఎంపికయ్యాయని నిర్వాహకులు వెల్లడించారు.

సోదరి కంటతడి.. నా బాధ నాకే తెలుసు

» మాజీ సీఎం కుమారస్వామి

బెంగళూరు, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): నా సోదరి ఇంట్లో కంటతడితో గడుపుతున్నారు. మమ్ములను ఎందుకు రాజకీయాలలోకి లాగుతున్నారని అడుగుతున్నారని నా బాధ నాకే తెలుసని ఇది మా కుటుంబ పరిస్థితిగా ఉందని కానీ ప్రత్యర్థులను ఎదుర్కోక తప్పదని జేడీఎస్ నేత, మాజీ సీఎం కుమారస్వామి అభిప్రాయపడ్డారు. కుమారస్వామి సోదరి అనసూయమ్మ భర్త జయదేవ ఆసుపత్రుల తాజా మాజీ డైరెక్టర్ అనేది తెలిసిందే. బుధవారం బెంగళూరులో రామనగర్ ప్రాంత నాయకులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. సీపీ యోగీశ్వర్ ఉమ్మడి అభ్యర్థి కావాలని నేనే సూచించానన్నారు. కానీ పరిస్థితిని బట్టి జయదేవ డైరెక్టర్ మంజునాథ్ అభ్యర్థి అయితే బాగుంటుందని సీపీ యోగీశ్వర్‌తో పాటు బీజేపీ, జేడీఎస్‌కు చెందిన నాయకులు ఒత్తిడి తీసుకువస్తున్నారన్నారు. డాక్టర్ మంజునాథ్‌ను పోటీ చేయించాల వద్దా అనేది మీదే నిర్ణయమని తేల్చి చెప్పారు. రామనగర్ ప్రజలు శాసనసభ ఎన్నికలలో ఓడించారని నేను ఆరోపణలు చేయలేనని కానీ మా తప్పిదాలు ఉన్నాయన్నారు. అటువంటివి పునరావృతం కాకుండా ఉండాలంటే తగిన అభ్యర్థి కీలకమే అన్నారు. ఎన్నికల తర్వాత గెలిచాక నేను ఎన్నడూ కాంట్రాక్టర్‌ల నుంచి కమీషన్‌లు కోరలేదని, కేసులు వేయించలేదని, గ్రామాలలో గొడవలు లేవనెత్తలేదన్నారు. మీలో ఒక్కడిగా పనిచేశానని లోక్‌సభ ఎన్నికల వేళ కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు.

నేడు బీజేపీలో చేరనున్న డాక్టర్ మంజునాథ్

రాజకీయాలలో మార్పులు చోటుచేసుకున్న పరిణామంతో జయదేవ ఆసుపత్రుల మాజీ డైరెక్టర్ డాక్టర్ సీఎన్ మంజునాథ్ గురువారం బీజేపీలో చేరడం ఖరారైంది. మల్లేశ్వరంలోని పార్టీ కార్యాలయంలో ఆయన పార్టీ కండువాను కప్పుకోనున్నారు. బీజేపీ ప్రముఖ నేతలంతా భాగస్వామ్యులు కానున్నారు.

శిరాడిఘాట్‌లో గ్యాస్‌ట్యాంకర్ బోల్తా

» వాహనసంచారం మళ్లింపు

బెంగళూరు, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): బెంగళూరు - మంగళూరు జాతీయ రహదారి 75పై శిరాడిఘాట్‌లో బుధవారం ఉదయం గ్యాస్‌ట్యాంకర్ అదుపు తప్పి బోల్తా పడింది. ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా ఈ మార్గాన్ని తాత్కాలికంగా మూసివేశారు. ట్యాంకర్ నుంచి గ్యాస్ లీకేజీ అవుతుండడంతో అగ్ని ప్రమాదం సంభవించకుండా అగ్నిమాపకసిబ్బంది ముందస్తు చర్యలు చేపట్టారు. సకలేశపుర తాలూకా శిరాడిఘాట్ రోడ్డు డబుల్ టర్న్‌లో మలుపు వద్ద వాహనం అదుపు తప్పింది. సమాచారం అందుకున్న పోలీసులు ఈ మార్గంలో రాకపోకలు నిలిపివేశారు. బెంగళూరు - హాసన్ - మంగళూరు మార్గంలో సంచరించే వాహనాలను మళ్లించారు. మంగళూరు నుంచి ఎంఆర్‌పీఎల్ నిపుణుల బృందం, సకలేశపుర రూరల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. బుధవారం అర్ధరాత్రి వరకు వాహనాల సంచారాన్ని నిర్బంధించినట్టు జిల్లా అధికారి సీ సత్యభామా ఆదేశాలు జారీ చేశారు. సకలేశపుర నుంచి మంగళూరుకు వెళ్లే వాహనాలు హానబాళు, మూడిగెరె మార్గంలో వెళ్లాల్సి ఉంటుంది. అలాగే బెంగళూరు నుంచి మంగళూరుకు వెళ్లే వాహనాలు హాసన్, బూవనహళ్ళి క్రాస్, బేలూరు మీదుగా మళ్లించారు. మంగళూరు నుంచి బెంగళూరుకు వెళ్లే వాహనాలు సుళ్య - సంపాజె మార్గంలో వెళ్లాలని సూచించారు.



రోడ్డుపక్కకు జరిపిన ట్యాంకరు ఇలా...

సీఎం ఘెరావ్‌కు యత్నం - పలువురి అరెస్టు



ఆందోళనకారులను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

చింతామణి, మార్చి 13: తాలూకాస్థాయి అధికారుల కార్యవైఖరిని ఖండిస్తూ గ్యారెంటీ పథకాల లబ్ధిదారుల సమావేశం, వివిధ పథకాల ప్రారంభానికి విచ్చేస్తున్న సీఎం సిద్దరామయ్యను ఘెరావ్ చేసేందుకు దళిత, వెనుకబడిన వర్గాలు, ఇతర సంఘాలు సిద్ధమయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు బుధవారం మధ్యాహ్నం బెంగళూరు రోడ్డులోని కటమాచనహళ్ళి గేట్ వద్ద ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్నారు. సాంఘిక సంక్షేమశాఖ హాస్టల్‌లో కలుషిత ఆహారంతో అస్వస్థతకు సంబంధించి అధికారులకు విన్నవించినా ఎటు వంటి ప్రయోజనం లేకపోయిందని, రాజ్యాంగ జాగృతి జాథా నామ మాత్రంగా చేయడాన్ని ఖండిస్తూ ఇపపటికే పలు సంఘాల నాయకులు ప్రకటించారు. ఈమేరకు బుధవారం సీఎం ఘెరావ్‌కు సిద్ధమైన నాయకులు, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విజయనరసింహ, జనార్ధన బాబు, కోడిగల్ రమేశ్ జనానాగప్ప, కవాలి వెంకటరవణప్ప, దేవమ్మ తదితరులను 15మందికిపైగా చన్నసంద్ర హెలిప్యాడ్‌కు వెళ్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. చింతామణి రూరల్ సీఐ శివరాజ్ పర్యవేక్షించారు.

ఎంపీ వ్యాఖ్యలు క్షమించరాని నేరం



మీడియా సమావేశంలో కేపీసీసీ సభ్యులు లక్ష్మీపతి తదితరులు

దొడ్డబళ్లాపుర, మార్చి 13: రాజ్యాంగాన్ని సవరించేందుకు లోక్‌సభ ఎన్నికల్లో 400కుపైగా స్థానాలు గెలవాల్సిన అవసరం ఉందని ఎంపీ అనంతకుమార్ హెగ్డే చేసిన వ్యాఖ్యలపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఎంపీ వ్యాఖ్యలు క్షమించరాని నేరమని, కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఖండిస్తూ నిరసన చేపట్టనున్నట్టు కేపీసీసీ సభ్యుడు, కాంగ్రెస్ ఇన్‌చార్జ్ జీ లక్ష్మీపతి పేర్కొన్నారు. పట్టణంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బీజేపీ ఎంపీ వ్యాఖ్యలను తప్పుబట్టారు. పదే పదే రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం ద్వారా విద్వేషవాతావరణాన్ని సృష్టిస్తున్నారన్నారు. ఆయనను పార్టీనుంచి తొలగించకుంటే భారీ నిరసన చేపడతామని హెచ్చరించారు. బాధ్యతాయుత స్థానంలో ఉంటూ ఇష్టం వచ్చినట్టు వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. కాగా ఎన్నికల బాండ్లను బహిరంగం చేస్తే బీజేపీకి పరాభవం తప్పదనే ఉద్దేశ్యంతో ప్రజలదృష్టిని మళ్లించేందుకు సీఏఏ అమలు చేస్తున్నారని ఆరోపించారు. సమావేశంలో కేపీసీసీ సభ్యుడు టీజీ హేమంతరాజు, తాలూకా బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు బైరేగౌడ, పట్టణ బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు కేపీ జగన్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపై చర్యలకు డిమాండ్

బంగారపేట, మార్చి 13: రాజ్యాంగం దిద్దుతామని వ్యాఖ్యలు చేసిన బీజేపీ ఎంపీ అనంతకుమార్ హెగ్డేపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని దళిత సమాజ సేన సంస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు సూలికుంటె ఆనంద్ డిమాండ్ చేశారు. పట్టణంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తరచూ రాజ్యాంగ సవరణపై వివాదాస్పద, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్న ఎంపీని పార్టీనుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రజలు, దేశభక్తుల భావాలను దెబ్బతీసేలా మాట్లాడడం సరికాదన్నారు. ఆయన వ్యాఖ్యలు చూస్తుంటే రాజ్యాంగం ప్రమాదంలో ఉందనిపిస్తోందన్నారు. ఆయనను పార్టీనుంచి తొలగించి చర్యలు తీసుకుని రాష్ట్రంనుంచి పంపేయాలని డిమాండ్ చేశారు. మీడియా సమావేశంలో దళిత సమాజసేన పదాధికారులు అయ్యప్ప, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి : మంత్రి

బొమ్మనహళ్ళి, మార్చి 13: కాంగ్రెస్ ప్రభుత్వ పాలనతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతోందని, సిద్దరామయ్య ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారెంటీ పథకాలతో అన్ని వర్గాల ప్రజలు ప్రయోజనం పొందుతున్నారని రవాణా శాఖ మంత్రి రామలింగారెడ్డి పేర్కొన్నారు. సుద్దగుంటపాళ్యలో బుధవారం కవితా శ్రీనివాస్ చేపట్టిన సామాజిక సేవా కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. కల్పతరు ట్రస్టు ఆధ్వర్యంలో సుమారు 1800మందికి ఆటో డ్రైవర్‌లు, పౌరకార్మికులు, పేదలు తదితరులకు నిత్యావసర కిట్‌లను పంపిణీ చేశారు. కొంతమంది నిరుపేద డ్రైవర్‌లకు ఆటోలను సమకూర్చారు. పుట్టినరోజు సందర్భంగా సమాజసేవలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నిమగ్నమయ్యారన్నారు. కొవిడ్ వేళ సుద్దగుంటపాళ్యలో స్థానికులకు నిత్యావసర కిట్‌లను పంపిణీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మునిరాజు, మంజునాథ్, యూబీ వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు. స్థానికులు పెద్దసంఖ్యలో పాల్గొని ప్రయోజనం పొందారు.




కిట్లు అందజేస్తున్న మంత్రి రామలింగారెడ్డి

గీతా శివరాజ్‌కుమార్‌పై సోషల్ మీడియాలో ప్రశ్నల వర్షం

బెంగళూరు, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): శివమొగ్గ కాంగ్రెస్ అభ్యర్థి గీతా శివరాజ్ కుమార్‌పై సోషల్ మీడియాలో గుక్క తిప్పుకోకుండా ప్రశ్నల వర్షం కురుస్తోంది. గీతా శివరాజ్‌కుమార్ ఇటీవలే కాంగ్రెస్‌లో చేరారు. పార్టీ విడుదల చేసిన తొలి జాబితాలోనే ఆమెకు టికెట్ ఖరారయ్యింది. గీతా భర్త ప్రముఖ కన్నడ నటుడు శివరాజ్ అనేది తెలిసిందే. ఇక తండ్రి బంగారప్ప ఒకప్పటి ముఖ్యమంత్రి కూడా. 2019 ఎన్నికలలో గీతా శివమొగ్గ నుంచి జేడీఎస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందారు. అప్పట్లో జేడీఎస్‌లో ఉన్న తమ్ముడు మధుబంగారప్ప ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో కీలకమైన విద్యాశాఖ మంత్రిగా వ్యవహరిస్తున్నారు. ఇలా మంత్రి ప్రభావంతోనే ఆమెకు తొలి జాబితాలోనే టికెట్ సాధ్యమైంది. గీతాకు కాంగ్రెస్ నుంచి టికెట్ ఖరారు కాగానే ఒక్కసారిగా సోషల్ మీడియాలో జిల్లాకు చెందిన ప్రజలు తీవ్రమైన ప్రశ్నలు వేస్తున్నారు. ఐదేళ్ళ కిందట ఎన్నికలలో పోటీ చేసినప్పుడు మద్దతిచ్చాం. మీ వెంట తిరిగాం, ఎన్నికలు ముగిశాయి ఓడిపోయారు. ఆ తర్వాత ఎప్పుడైనా శివమొగ్గలో పర్యటించారా, ఏ గ్రామాన్ని సందర్శించారు, గత ఎన్నికల వేళ ప్రజలు గ్రామాల వారిగా అడిగిన ప్రశ్నలకు పరిష్కరిస్తామని ఇచ్చిన హామీలు ఏమయ్యాయని నిలదీస్తున్నారు. మరోవైపు ఎన్నికలు ముగిసిన రోజున బెంగళూరుకు వెళ్ళిన మీరు ఐదేళ్ళ తర్వాత మరోసారి ఓట్లు వేయండి అంటే ఎలా మద్దతివ్వాలని ప్రశ్నిస్తున్నారు. సోషల్ మీడియాలో వస్తున్న ట్రోల్స్‌ను తిప్పికొట్టేందుకు కాంగ్రెస్ సోషల్ మీడియాతో పాటు నాయకులు, కార్యకర్తలు తంటాలు పడాల్సి వస్తోంది. మరోసారి గతంలో మాదరిగా ఉండదని ఇక ఎప్పటికీ గీతా అందుబాటులో ఉంటారని... తమ్ముడు మంత్రి మధుబంగారప్ప ద్వారా సమస్యలు తీర్చవచ్చునని వివరణలు ఇచ్చుకునే పరిస్థితి కొనసాగుతోంది. పైగా బీజేపీ నుంచి బీజేపీ కీలకనేత మాజీ సీఎం యడియూరప్ప కుమారుడు, రెండోసారి ఎంపీ అభ్యర్థిగా బీవై రాఘవేంద్ర పోటీ చేస్తున్నారు. ఇచ్చిన హామీకు అనుగుణంగా శివమొగ్గకు విమానాశ్రయం తీసుకురావడంతో పాటు నిత్యం అందుబాటులో ఉండే అభ్యర్థి కావడంతో ఎవరికి ప్రజలు మద్దతిస్తారనేది కుతూహలంగా మారుతోంది.

రాజరాజేశ్వరినగర్‌లో 808 నకిలీ ఏ- ఖాతాలు

» బీబీఎంపీకి రూ.20కోట్ల నష్టం



మీడియాతో ఎన్ఆర్ రమేశ్

బెంగళూరు, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): రాజధాని బెంగళూరు నగరంలో పలు నియోజకవర్గాల్లో నకిలీ ఎ ఖాతాల వ్యవహారం గుట్టుగా సాగుతోందని దీనిపై సమగ్ర విచారణ జరిపితే నిజాల నిగ్గు తేలుతుందని బీజేపీ పేర్కొంది. నగర బీజేపీ నేత ఎన్ఆర్ రమేశ్ బుధవారం లోకాయుక్త పోలీసులకు, బీబీఎంపీ ఉన్నతాధికారులకు ఆధారాలతో సహా ఫిర్యాదు చేశారు. ముఖ్యంగా 160వ వార్డులోని చన్నసంద్ర, హలగె ఒడేరహళ్ళి, హొసకెరెహళ్ళిలో ఏకపక్షంగా అడ్డగోలుగా నకిలీ ఎ ఖాతాలు సృష్టించారన్నారు. రాజరాజేశ్వరినగర బీబీఎంపీ కార్యాలయం దళారుల అడ్డాగా మారిందన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులతో కుమ్మక్కై అధికారులు ఇష్టం వచ్చినట్టు నకిలీ ఎ ఖాతాలు సృష్టిస్తున్నారన్నారు. ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న అధికారులందరిపై చర్యలు తీసుకోవాలని కర్ణాటక లోకాయుక్తకు ఫిర్యాదు చేశామన్నారు. ఇందుకు సంబంధించిన పూర్తి ఆధారాలను సమర్పించామన్నారు. ప్రత్యేకించి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గణేశ్, ఫస్ట్ గ్రేడ్ అసిస్టెంట్ ఓంకారమూర్తి, వాటర్‌మ్యాన్ కెంచేనహళ్ళి మూర్తి, రాజరాజేశ్వరినగర్ జోనల్ ఉపకమిషనర్ అబ్దుల్ రబ్‌కు నేరుగా ఈ కుంభకోణంలో పాత్ర ఉన్నట్టు ప్రాథమికంగా తెలుస్తోందన్నారు. నకిలీ ఖాతాలకు సంబంధించి గతంలో తాను చేసిన ఫిర్యాదు నిజమని తేలడంతో ప్రభుత్వం కొందరు అధికారులపై చర్యలు తీసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం స్వచ్ఛందంగా అన్ని డివిజన్‌లలో ఏడాదికాలంగా మంజూరైన ఎ ఖాతాలను తనిఖీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

బెమెల్‌లో 16న అంతర్జాతీయ మహిళా దినోత్సవం

బెంగళూరు, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వ రంగ రక్షణా సంస్థ భారత్ ఎర్త్‌మూవర్స్ లిమిటెడ్ (బీఈఎంఎల్) మహిళా సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 16న అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుగనుంది. సంఘం అధ్యక్షురాలు గిరిజా ప్రసాద్ నగరంలో ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కేజీఎఫ్‌లోని బెమెల్ నగర్‌లో మధ్యాహ్నం 1 గంటకు ప్రారంభమయ్యే ఈ ఉత్సవానికి మానవ వనరుల విభాగం చీఫ్ ఎజెంజర్ సమీర్ ఖెస్, డిజిఎం ఎ.తివకరన్, ఎల్ డబ్ల్యు ఎఫ్ కార్యదర్శి బిజి.జయరామ రెడ్డి, విద్యానిపుణుడు ఎస్.జి.శేషగిరి రావు ముఖ్యఅతిధులుగా హాజరు కానున్నారు. ఇదే సందర్భంగా బెమెల్ అకౌంటెంట్ ఎల్. శివరంజని, మెడికల్ సెంటర్ స్టాఫ్ నర్సు కే షిబిని, ఇసాయు ఫుడ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మార్గరెట్‌లను సన్మానించనున్నారు.

నకిలీ టిక్కెట్‌తో విమానాశ్రయంలోకి వెళ్లిన జార్ఖండ్‌వాసి అరెస్ట్

బెంగళూరు, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): ఢిల్లీ వెళ్తున్న స్నేహితురాలికి వీడ్కోలు పలికేందుకు నకిలీ టిక్కెట్‌తో బెంగళూరు విమానాశ్రయం లోపలికి వెళ్లిన జార్ఖండ్ వాసిని ఎయిర్‌పోర్ట్ కస్టమ్స్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఎయిర్‌పోర్ట్ పోలీసులకు అప్పగించి అరెస్టు చేయించారు. మంగళవారం స్నేహితురాలు సంస్కృతి ఢిల్లీ వెళ్లాల్సి ఉండగా జార్ఖండ్‌కు చెందిన ప్రఖర్ శ్రీవాత్సవ్ (24) ఎయిర్‌పోర్ట్‌కు వచ్చారు. నకిలీ టిక్కెట్‌తో ఎయిర్‌పోర్ట్ లోపలికి ప్రవేశించాడు. స్నేహితురాలిని పంపి గేట్ నెంబరు 9 ద్వారా బయటకు వచ్చేందుకు ప్రయత్నిస్తుండగా భద్రతా సిబ్బంది ప్రశ్నించారు. అత్యవసరమైన పని ఉన్నందున బయటకు వెళ్తున్నానన్నాడు. అంతలోనే అనుమానంతో కస్టమ్స్ అధికారులు శ్రీవాత్సవ్ వద్ద ఉండే టిక్కెట్‌ను పరిశీలిస్తే నకిలీదిగా తేలింది. ఎయిర్‌పోర్ట్ పోలీసులు విచారణ జరపగా స్నేహితురాలిని వదిలేందుకు టిక్కెట్‌ను నకిలీ చేశానని అంగీకరించాడు. ఎయిర్‌పోర్ట్‌లోకి అనుమతి లేకుండా ప్రవేశించడం, నకిలీ టిక్కెట్‌తో మోసం చేసిన మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. గత ఏడాది నవంబరులోనూ జార్ఖండ్‌కు చెందిన 26ఏళ్ల హర్‌ప్రీత్‌కౌర్ సైని టిక్కెట్‌లేకుండా ఎయిర్‌పోర్ట్‌లోకి ప్రవేశించిన విషయం తెలిసిందే. టిక్కెట్ లేకుండా ఎయిర్‌పోర్ట్‌లోకి ప్రవేశించిన రెండో వ్యక్తి జార్ఖండ్ వ్యక్తి కావడం గమనార్హం.


విద్యార్థినిపై యాసిడ్ దాడి కేసులో మరో ఇద్దరి అరెస్టు

బెంగళూరు, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): దక్షిణకన్నడ జిల్లా కడబ ప్రభుత్వ పీయూ కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థినులపై యాసిడ్ దాడికి పాల్పడిన కేసులో మరో ఇరువురిని బుధవారం అరెస్ట్ చేశారు. ప్రధాన ఆరోపితుడు కేరళకు చెందిన ఎంబీఏ విద్యార్థి అబిన్‌ను సంఘటన జరిగిన ఈనెల 5న అరెస్టు చేశారు. అబిన్‌కు కళాశాల యూనిఫాం కుట్టించి ఇచ్చిన వ్యక్తితోపాటు ఆన్‌లైన్ ద్వారా యాసిడ్ కొనుగోలు చేసి ఇచ్చిన వ్యక్తిని అరెస్టు చేశారు. వారిద్దరినీ సమగ్రంగా విచారిస్తున్నట్టు దక్షిణకన్నడ జిల్లా పోలీసులు తెలిపారు.

16న భారత్ కల్చరల్ అసోసియేషన్ ప్రారంభం

బెంగళూరు, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): బెంగళూరు ఉత్తర శాస్త్రీయ సభ నిర్వహణలో భారత్ కల్చరల్ అసోసియేషన్ ఈనెల 16న లాంఛనంగా ప్రారంభం కానుంది. విద్యారణ్యపురలోని దొడ్డబొమ్మసంద్ర వ్యాస ఇంటర్నేషనల్ పాఠశాలలో జరిగే కార్యక్రమానికి విద్యాసంస్థ ఛైర్మన్ వీ శ్రీనివాసరాజు ముఖ్యఅతిథిగా పాల్గొంటారు. భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ డైరెక్టర్ కేవీ సురేశ్‌కుమార్ గౌరవఅతిథిగా పాల్గొననున్నారు. ఈమేరకు సంస్థ నగరంలో బుధవారం ప్రకటనలో తెలిపారు.

తాలూకాలో నీటి ఎద్దడి



ఎండిపోయిన పాపాఘ్ని నది కాలువ

చేళూరు, మార్చి 13: తాలూకాలోని ఏనిగదలె గ్రామం సమీపాన పాపాఘ్ని నది కాలువ పూర్తిగా ఎండిపోయింది. సాధారణంగా వర్షాకాలంలో ఇక్కడ కాలువ పొంగి ప్రవహిస్తుండేది. కాగా తాలూకాలోని చాలా చెరువులు ఎండిపోవడంతో భూగర్భజలాలు అడుగంటాయి. బోర్లలోనూ నీటిమట్టం అడుగంటింది. ఈ నేపథ్యంలో తాగునీటి సమస్య పరిష్కరించేలా ఆయా ప్రాంతాల్లో చిన్నపాటి డ్యామ్‌లు ఏర్పాటు చేయడం అవసరమని జేడీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రాజశేఖర రెడ్డి డిమాండ్ చేశారు. పాతపాలెం గంట్ల మల్లమ్మ కొండప్రాంతం వద్ద డ్యామ్ ఏర్పాటు చేస్తే భవిష్యత్తులో నీటి కొరత ఉండదని అభిప్రాయపడ్డారు. అలాగే ఉన్ననీటిని పొదుపుగా వాడుకోవాలని ప్రజలకు సూచించారు.